DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం 13-04-2026



6

ఇమ్మడిగూడెం- తాడ్వాయి రోడ్డుపై...

## నిర్లక్షమెందుకో...!!




# అటవీ ఉత్పత్తుల సేకరణలో ఐటిడిఎ నిర్లక్ష్యం...

దెబ్బతింటోన్నా గిరిజనుల ఆర్థిక పరిస్థితి...
అడవులపై ఆధారపడి జీవనం .. ఆగమ్యగోచరంగా మారిన ఉపాధి
చెట్ల నుంచి నేలపై పడుతున్న ఇప్పపూవు వృథాగా పోతుంది...
గతంలో ప్రతి మండలం నుంచి 180 టన్నుల వరకు సేకరణ...
ప్రతి కుటుంబానికి నెలకు ₹10,000 నుంచి ₹20,000 ఆదాయం...
ఇప్పుడు జి.సి.సి కొనుగోళ్లు లేక నష్టాల్లో గిరిజనులు...
కోట్ల రూపాయల అటవీ ఉత్పత్తులు నేలపాలు అవుతున్నాయి...
వేసవి సీజన్ ముగియబోతుండగా గిరిజనుల్లో ఆందోళన...
వర్షా లు పడితే మొత్తం ఉత్పత్తులు పనికిరావు...
ఐటిడిఏ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు...

2

అడవుల్లో చెట్ల నుంచి నేలపై పడుతున్న ఇప్పపూవు వంటి అటవీ దినుసులు సేకరణ లేక వృథాగా పోతున్నాయి. గతంలో ప్రతి వేసవిలో ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో ప్రతి మండలం నుంచి సుమారు 180 టన్నుల వరకు సేకరణ జరిగేది. దీంతో ప్రతి గిరిజన కుటుంబానికి నెలకు రూ.10,000 నుంచి రూ.20,000 వరకు ఆదాయం లభించేది.



## "తీయ"(గా) "కాక" పడుతున్న కాలేజీ!!

- అక్కడ స్టూడెంట్ ఇక్కడ రిజల్ట్
- పక్కోడి పిల్లను తన పిల్ల అంటూ ప్రచారం
- తల్లిదండ్రులను మోసం చేస్తున్న గోదావరిఖని ప్రైవేట్ కాలేజ్
- కళాశాల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి అని విద్యార్థి సంఘాల డిమాండ్




9

## వేగం కన్నా ప్రాణం ముఖ్యం

- రామగుండం కమిషనరేట్‌లో సమీక్ష సమావేశం – పోలీస్ క్వార్టర్స్ ప్రారంభం
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం
- ట్రాఫిక్ నియమాలపై కఠిన చర్యలు



6




# అటవీ ఉత్పత్తుల సేకరణలో ఐటిడిఏ నిర్లక్ష్యం...

- దెబ్బతింటోన్నా గిరిజనుల ఆర్థిక పరిస్థితి...
- అడవులపై ఆధారపడి జీవనం
- ఆగమ్యగోచరంగా మారిన ఉపాధి
- చెట్ల నుంచి నేలపై పడుతున్న
- ఇప్పపూవు వృథాగా పోతుంది...
- గతంలో ప్రతి మండలం నుంచి 180 టన్నుల వరకు సేకరణ...
- ప్రతి కుటుంబానికి నెలకు ₹10,000 నుంచి ₹20,000 ఆదాయం...
- ఇప్పుడు జి.సి.సి కొనుగోళ్లు లేక నష్టాల్లో గిరిజనులు...
- కోట్ల రూపాయల అటవీ ఉత్పత్తులు నేలపాలు అవుతున్నాయి...
- వేసవి సీజన్ ముగియబోతుండగా
- గిరిజనుల్లో ఆందోళన...
- వర్షా లు పడితే మొత్తం ఉత్పత్తులు పనికిరావు...
- ఐటిడిఏ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు...
- ప్రాజెక్ట్ ఆఫీసర్ లేకపోవడం సమస్యను మరింత పెంచింది...
- ఇప్పటికైనా జి.సి.సి డిపోల ద్వారా కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్...

**ఏటూరునాగారం క్రైమ్, ఏప్రిల్ 12 (డిడి9 వార్త):**

అటవీ ఉత్పత్తుల సేకరణలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడవులపై ఆధారపడి జీవించే గిరిజన కుటుంబాలకు ఇది ప్రధాన ఉపాధి కాగా, ప్రస్తుతం ఆ ఉపాధి ఆగమాగంగా మారింది.



అడవుల్లో చెట్ల నుంచి నేలపై పడుతున్న ఇప్పపూవు వంటి అటవీ దినుసులు సేకరణ లేక వృథాగా పోతున్నాయి. గతంలో ప్రతి వేసవిలో ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో ప్రతి మండలం నుంచి సుమారు 180 టన్నుల వరకు సేకరణ జరిగేది. దీంతో ప్రతి గిరిజన కుటుంబానికి నెలకు రూ.10,000 నుంచి రూ.20,000 వరకు ఆదాయం లభించేది.

కానీ ప్రస్తుతం జి.సి.సి (గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ ) కొనుగోళ్లు చేపట్టకపోవడంతో గిరిజనులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. కోట్లాది రూపాయల విలువైన అటవీ ఉత్పత్తులు నేలపాలు అవుతున్నాయి.





ఇక వేసవి సీజన్ ముగియడానికి సమయం దగ్గరపడుతుండగా, ఏప్రిల్ దాటితే మే నెల మాత్రమే మిగులుతుంది. వర్షాలు ప్రారంభమైతే ఈ అటవీ ఉత్పత్తులు పూర్తిగా పనికిరాకుండా పోతాయని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఐటిడిఏ నిర్లక్ష్యంపై విమర్శలు:

ఈ అంశంపై ఐటిడిఏ అధికారులు స్పందించకపోవడం పట్ల గిరిజనులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఐటిడిఏకు ప్రాజెక్ట్ ఆఫీసర్ లేకపోవడం, జిల్లా కలెక్టర్ ఇన్‌చార్జిగా ఉన్నప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చిందని ఆరోపిస్తున్నారు.

గ్రామాల వారీగా పనిచేస్తున్న జి.సి.సి డిపోల ద్వారా తక్షణమే కొనుగోళ్లు ప్రారంభించాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ, “అటవీ ఉత్పత్తుల ద్వారా వచ్చిన ఆదాయం గిరిజన కుటుంబాల నిత్యావసరాలకు కీలకం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొనుగోలు చర్యలు చేపట్టాలి” అని కోరారు.















# ఇంటర్ ఫలితాల్లో "కృష్ణవేణి" ప్రభంజనం!!

- మార్కుల సునామీ సృష్టించిన విద్యార్థులు
- స్టేట్ టాపర్ల అడ్డా.. విద్యా రంగంలో తిరుగులేని రారాజు
- అకాడమిక్ ఎక్సలెన్స్‌కు కేరాఫ్ అడ్రస్ కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల
- విద్యార్థులను అభినందించిన కళాశాల డైరెక్టర్ అండ్ చైర్మన్ జమున డాక్టర్ రవికుమార్ నాగండ్ల

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 12 (డిడి9 వార్త):**

గోదావరిఖని పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అప్రతిహత విజయంతో మార్కుల సునామీని సృష్టించి విద్యా రంగంలో తిరుగులేని రారాజుగా నిలిచింది. అకడమిక్ ఎక్సలెన్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఈ కళాశాల, స్టేట్ టాపర్ల అడ్డాగా తన ముద్ర వేస్తూ కృష్ణవేణి ప్రభంజనాన్ని చాటిచెప్పింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో సదాఫ్ ఫిర్దోస్ (సీఈసీ) 491 మార్కులతో సరికొత్త రికార్డు సృష్టించగా, వేముల వైశాలి (ఎంపీసీ) 467, రణవేణ శ్రీవత్సవ్ 464, మంచోజు ప్రేమ్ సాయి 462 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. బైపిసి



విభాగంలో చిలుముల సిరి 436, కొయ్యడ సంజన 430 మార్కులు సాధించగా, సిఈసిలో చిలుముల స్నేహిత 485, మేడిపల్లి నాగవర్షిణి 485, షేక్ నజ్రీన్ బేగం 483 మార్కులతో విజయకేతనం ఎగురవేశారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లోనూ అదే జోరును కొనసాగిస్తూ బైపిసి విభాగంలో మట్టమర్రి సాత్విక 986 మార్కులతో సత్తా చాటగా, ఎంపీసీ విభాగంలో



ఎరుకల రిషిక 982, చింతల కార్తీక్ 981, పల్లె జ్యోషిక 980 మార్కులతో మెరిశారు. సిఈసి ద్వితీయ సంవత్సరంలో రాదండి భవ్య 981 మార్కులతో అద్భుత ప్రతిభను కనబరిచి కళాశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేశారు. ఈ అసాధారణ విజయాలను సాధించిన విద్యార్థులను, వారి గెలుపులో కీలక పాత్ర పోషించిన అధ్యాపక బృందాన్ని, తల్లిదండ్రులను కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల మనస్ఫూర్తిగా అభినందించారు. నాణ్యమైన విద్యాబోధన, క్రమశిక్షణతో కూడిన శిక్షణే ఈ విజయానికి పునాదులని, భవిష్యత్తులోనూ విద్యార్థుల ఉన్నత లక్ష్యాల సాధనలో కృష్ణవేణి తోడుంటుందని ఈ సందర్భంగా వారు సంతోషం వ్యక్తం చేశారు. ఒకే పక్షంలో ఇన్ని స్టేట్ లెవల్ మార్కులు సాధించడం కళాశాల యొక్క అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల సాధించిన ఈ అద్భుత విజయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం వెంకన్న, వైస్ ప్రిన్సిపాల్ నర్సింగా రావు కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే 200 సంవత్సరాల జయంతి ఉత్సవాలు

- బీసీ సంక్షేమ శాఖ అధికారి సరిత
- ముఖ్యఅతిథిగా బీసీ జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్




**డి డి 9 వార్త ములుగు టౌన్**

ములుగు జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ భవనంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి సరిత మేడం గారి అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్రలోని పూణేలో జన్మించినారని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు భారత ప్రథమ సామాజిక తత్వవేత్త సమన్వయ సత్యశోధకుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ముంజల అన్నారు ములుగు జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని ఈరోజు జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవంలో పాల్గొని మాట్లాడుతూ ఆయన అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారు అతని భార్య సావిత్రిబాయి పూలే ఆమె ఒక్క విద్యావంతురాలు మొదటి ఉపాధ్యాయ మహిళరాలు పూలే బాలికల కోసం 1848లో మొదటి పాఠశాలను ప్రారంభించారు వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా ఏర్పాటు చేశారు అతని తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవారు తర్వాత పూల వ్యాపారం చేసేవారు తండ్రికి చేదోడువాదోడుగా పూలే ఉండేవారు జ్యోతిరావు పూలేకు సంవత్సరం నిండకముందే తల్లి మరణించినారు ఏడు సంవత్సరాల వయసులో పూలే గారు ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించా రు తరువాత చదువు మానేసి తండ్రికి సహాయకులుగా ఉండేవారు వ్యవసాయంలో తండ్రికి సాయంగా మహాత్మ జ్యోతిరావు పూలే సాయం చేసేవారు అని ముంజాల అన్నారు ఈరోజు జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు సాగర్ మాదిగ జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు అంబేద్కర్ జయంతి ఉత్సవ సమితి చైర్మన్ జన్ను రవి కళాకారుల సంఘం ములుగు జిల్లా నాయకులు పి శ్యామల నాయక్ తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ సీనియర్ జర్నలిస్టు మాట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు



## దానంపల్లిలో దుర్గమ్మ, బొడ్రాయి పండుగలు ఘనంగా – ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ , ఏప్రిల్ 12 (డిడి 9వార్త ) బ్యూరో**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని దానం పల్లి గ్రామంలో దుర్గామాత ప్రథమ వార్షికోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి పండుగ కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా కొనసాగాయి. జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కార్యక్రమానికి హాజరై దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. ఉత్సవం గ్రామంలో భక్తి, సామరస్య వాతావరణాన్ని నెలకొల్పిందని నిర్వాహకులు తెలిపారు.



## మరోసారి రోడ్డుకి గండం...మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ కేబుల్ తవ్వకాల హడావిడి!

- **వాహనదారులకు ఇబ్బందులు ఉండవని టాటా సెంటర్ హామీ... కానీ నేలమట్టమవుతున్న రహదారి!**
- **తవ్వకాలతో దెబ్బతిన్న రోడ్డు – ఆగ్రహంలో గ్రామ ప్రజలు**

**నందిగామ 12 ఏప్రిల్ డిడి 9 వార్త ప్రతినిధి**

నందిగామ మండల పరిధి లోని నందిగామ బైపాస్ నుంచి మేకగూడ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి మరోసారి తవ్వకాలతో తలకిందులైంది. Microsoft డేటా సెంటర్‌కు సంబంధించిన కేబుల్ పనుల పేరుతో రోడ్డు పక్కన భారీగా తవ్వకాలు చేపడుతున్నారు.

ఈ పనులను నిర్వహిస్తున్న మైక్రోసాఫ్ట్ డేటా గ్రూప్ సెంటర్ మేనేజ్మెంట్ మాత్రం “వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గుంతలను పూడ్చేస్తాం” అని హామీ ఇస్తోంది. కానీ వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

తరచూ జరుగుతున్న తవ్వకాల వల్ల రహదారి పూర్తిగా ధ్వంసమవుతోందని, ప్రయాణం ప్రమాదకరంగా మారిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడితే ఈ గుంతలు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాహుల్

- **అభినందనలు తెలిపిన పల్లెప్రపంచం ఫౌండేషన్**

**బోనకల్,ఏప్రిల్12,(డీడీ9 వార్త):**

బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో 936 మార్కులతో కాలేజీ టాపర్ గా నిలిచిన బోయినపల్లి రాహుల్ సాయి కి పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు అభినందనలు తెలిపారు. రాహుల్ సాయి పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య కుమారుడు కావడం విశేషం. రాహుల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. చొప్పకట్ల పాలెం గ్రామంలో పేద కుటుంబంలో జన్మించిన రాహుల్ ప్రభుత్వ విద్యను అభ్యసిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్ఫూర్తిదాయకంగా నిలిచాడన్నారు. చొప్పకట్లపాలెంలో త్వరలో రాహుల్ సాయికి పల్లె ప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయనున్నట్లు పల్లా కొండలరావు తెలిపారు. రాహుల్ సాయి కి అభినందనలు తెలిపినవారిలో పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య, కొండేటి అప్పారావు, రచ్చా మధు సూదన్ రావు, బోయినపల్లి సురేష్, కొండేటి ప్రవీణ్, మార్కపుడి బ్రహ్మం, సిపిఎం శాఖా కార్యదర్శులు చలమల అజెయ్ కుమార్, బండి శ్రీనివాసరావు, బోయినపల్లి పున్నయ్య, వార్డు సభ్యులు బోయినపల్లి లక్ష్మి,మార్కపుడి రజిని, మాజీ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు,సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ తదితరులు ఉన్నారు.








### జీ.జీ.హెచ్ రామగుండం లో

# అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ ప్రారంభం

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 13:**

రామగుండం: సమాజంలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు, వ్యసన బాధితులకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు జీ.జీ. హెచ్ (గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్) రామగుండం లో ప్రత్యేకంగా “అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ” ను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ రమేష్, డీసీపీ రామ్ రెడ్డి , సీఐ శ్రీ ఇంద్రసేన రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగం సమాజానికి ప్రమాదకరమని, అలాంటి వ్యసనాల నుండి బయటపడటానికి ఇలాంటి చికిత్స కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు డా. అరుణ , డా. కృపాబాయి (సి ఎస్ ఆర్ ఏం ఓ ), డా. రాజు , డా. రవివర్మ (సైకియాట్రిస్ట్) పాల్గొని వ్యసనాల వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యలు మరియు వాటి నివారణపై వివరించారు. వ్యసన బాధితులు సరైన సమయంలో చికిత్స పొందితే పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కొత్త కేంద్రంలో 'డ్రగ్ అడిక్షన్ కౌన్సిలింగ్ సెంటర్ మరియు సుబస్టైన్స్ ఇంటోక్సికేషన్ కేర్ యూనిట్ 'తో పాటుగా ఔషధ చికిత్స, పునరావాస సేవలు అందుబాటులో ఉండనున్నాయని అధికారులు తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకొని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ స్టూడెంట్స్, నర్సింగ్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి గారూ.. సీబీఐ ఎంక్వైరీకి సిద్ధమా..? : వై.సతీష్ రెడ్డి, రెడ్కో మాజీ చైర్మన్

- **మేం ఆధారాలతోనే కొడతాం, మాకు చెప్పులు అవసరం లేదు..**
- **మంత్రిస్థాయిలో ఉండి సీతక్క ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సరికాదు..**
- **మేం మంత్రి లా అబద్ధాలు చెప్పం.. ఏదైనా ఆధారాలు.. వాస్తవాలతోనే సమాధానాలు చెబుతాం**
- **అంగన్వాడీల మొబైల్ ఫోన్ల వ్యవహారంపై సీబీఐ ఎంక్వైరీ జరిపించాలి**
- **సీతక్కకు కౌంటర్ ఇచ్చిన రెడ్కో మాజీ చైర్మన్ వై. సతీష్ రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు :**

మంత్రి సీతక్క వ్యవహారం ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్టుగా ఉంది. అంగన్వాడీల కోసం మొబైల్ ఫోన్ల కొనుగోలులో స్కాం చేసి అడ్డంగా దొరికిపోయి.. ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాకు వార్నింగ్ లు ఇస్తున్నారు. మంత్రి హోదాలో ఉండి ఇష్టారీతిగా మాట్లాడుతున్నారు. ప్రతీ సారి విక్టిమ్ కార్డు ప్లే చేస్తూ.. ఇష్టారీతిగా మాట్లాడే సీతక్క గారు.. మొదట ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాలి.

సాక్షాత్తు కేంద్రప్రభుత్వమే 5G ఫోన్లు ఇవ్వాలని చెప్పింది. అయినా కూడా ఎందుకు 4 G ఫోన్లు ఇచ్చారు.? అంతేకాదు.. పొరుగునే ఉన్న ఏపీతో పాటు.. గుజరాత్, త్రిపుర, పంజాబ్ రాష్ట్రాల్లో 5 G ఫోన్లు ఇచ్చాయి.. సీతక్క గారు మాత్రం 4 G ఫోన్లు ఇచ్చారు. పైగా పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే డబ్బులు మిగిల్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు. 4 G ఫోన్లు ఇప్పుడు ఔట్ డేట్ అయ్యాయి. అలాంటి ఫోన్లను రూ.11,600 కొన్నామని సీతక్క చెబుతున్నారు. కానీ మార్కెట్ లో రిటైల్ లో కొంటేనే శాంసంగ్ A 06 5G ఫోన్ ధర రూ.9,899 రూపాయలు ఉంది. అది కూడా బల్క్ లో తీసుకుంటే ఒక్కో ఫోన్ మీద మూడు నాలుగు వేలు తగ్గే అవకాశం ఉంది. మరి సీతక్క గారు 4G ఫోన్ కు రూ.11,600 ఎందుకు ఖర్చు చేశారో చెప్పాలి.



కేంద్ర ప్రభుత్వం 5 G ఫోన్లు ఇవ్వాలని చెప్పినా కూడా.. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు 4 G ఫోన్లకు టెండర్ పిలిచింది. కాబట్టి అంగన్వాడీల కోసం మొబైల్ ఫోన్ల కొనుగోలులో నూటికి నూరు శాతం స్కాం జరిగింది. ఈ విషయం బీఆర్ఎస్ పార్టీ బయటపెట్టే సరికి సీతక్క ఫ్రస్టేషన్ తో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. నిజంగానే ఏ తప్పూ చేయకపోతే.. దీనిపై సీబీఐ ఎంక్వైరీకి ఆదేశించాలి. మంత్రి సీతక్క స్వయంగా ముఖ్యమంత్రితో మాట్లాడి సీబీఐ ఎంక్వైరీ కోసం సిఫారసు లేఖ పంపించాలి. ఔట్ డేటెడ్ ఫోన్లను అడ్డగోలు రేట్లకు కొన్నామని అబద్ధాలు చెప్పడమే కాకుండా.. ఎదురు దాడి చేసి తప్పించుకుందామంటే ఎవరూ చూస్తూ ఊరుకోరు సీతక్క గారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు.

బీజేపీ కాంగ్రెస్ మిలాఖాత్.!

రాష్ట్రంలో కాంగ్రెస్‌బీజేపీ మిలాఖాత్ అయ్యాయని మొబైల్ ఫోన్ల స్కాం ద్వారా మరోసారి స్పష్టమైంది. ఫోన్లు కొనాలని కేంద్ర ప్రభుత్వం నిధులిస్తే.. రేవంత్ సర్కారు అందులో స్కాం చేసింది. అయినా కూడా ఇప్పటి వరకు దీనిపై ఏ ఒక్క బీజేపీ నాయకుడు మాట్లాడకపోవడం అనుమానాలను మరింత బలపరుస్తోంది. గతంలో అయిన దానికి.. కాని దానికి చెంగు చెంగున ఎగిరిన బీజేపీ ఎంపీలు,ప్రస్తుత కేంద్రమంత్రులు ఎందుకు గప్ చుప్ అయిపోయారో కూడా బయటపెట్టాలి. నిజంగానే ఈ స్కాంతో బీజేపీకి సంబంధం లేకపోతే సీబీఐ ఎంక్వైరీ ఆదేశించాలి. కేంద్ర ప్రభుత్వ నిధులు మింగేసిన మంత్రి.. సహకరించిన ముఖ్యమంత్రి.. ఆ శాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలి. లేకపోతే.. కాంగ్రెస్, బీజేపీ కలిసే ఈ స్కాం చేశారని భావించాల్సి వస్తుంది.

## సీనియర్ జర్నలిస్టును సన్మానించిన కలాం ఫౌండేషన్

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పోలీసు రామ్మూర్తిని కలం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్వర్ అహమ్మద్, ఆర్గనైజేషన్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, ప్రధాన కార్యదర్శి కొండపర్తి సదయ్య, కోశాధికారి గడ్డం వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించారు. ఇదే వేదిక పైన ములుగు ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కొట్టె రాజిరెడ్డి ఆధ్వర్యంలో షఫీ హమ్మద్ షాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రియ నేస్తం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పింగళి నాగరాజు, రిపోర్టర్ మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు ఓల్లాల రాజేందర్, ఈటీవీ రిపోర్టర్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.



# మండుతున్న ఎండలు అల్లాడుతున్న ప్రజలు

- జాగ్రత్తగా ఉండండి అంటున్న డాక్టర్లు మరియు సివిల్ రక్షణ అధికారులు



**ఏప్రిల్ 12 డిడి 9 వార్త దుమ్ముగూడెం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు భద్రాచలం ఏజెన్సీ పరిధిలో సుమారుగా 38 నుంచి 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా ఏజెన్సీ ప్రాంతాలు ఉండడంతో ప్రజలు పొలం పనులకు వెళ్లేవారు గాని మరియు చిన్నచిత వ్యాపారాలు చేసుకునే ప్రజలు గాని ఒంటిపూట బడులు తో మధ్యాహ్నం స్కూళ్ల నుండి ఇంటికి వచ్చే పిల్లలు గాని మరియు పని మీద టౌన్ లోకి వెళ్లే ప్రజలు గాని నిత్యం జనాలు బయటికి వెళ్లి వస్తుంటారు. కానీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. బయటకు వెళ్లేటప్పుడు మజ్జిగ గాని నిమ్మరసం గాని మంచినీరుగాని వెంట తీసుకొని వెళ్లాలని వీలైనంతవరకు ఎండ తగలకుండా చూసుకోవడం మంచిదని డాక్టర్లు సూచిస్తున్నారు. ఒకవేళ వడదెబ్బతో ప్రమాదం జరిగితే చల్లని ప్రదేశాలకు తీసుకెళ్లి చల్లటి మంచినీరు గాని నిమ్మరసం గాని తాగించి తడిగుడ్డతో తుడవాలని అంటున్నారు. మరి ఇబ్బంది ఏమైనా ఉంటే శ్వాస తీసుకోవడంలో గాని లేదా అకస్మికంగా అస్వస్థతకు గురైయితే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని అంటున్నారు. గృహాల్లో కూడా గాలి సరిగ్గా వచ్చేలా గదులు తలుపులు తెరిచి ఉంచడం కిటికీలు తెరిచి ఉంచడం మంచిది అని సూచిస్తున్నారు.

**డాక్టర్లు ఏమంటున్నారంటే**

ఎక్కువగా నీరు మరియు ద్రవాలు తాగండి. వీలైనంతవరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల మధ్యలో ఇంటి వద్దనే ఉండండి. అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని డాక్టర్లు సూచిస్తున్నారు. దాహం వేసిన వెయ్యకపోయినా తరచుగా మంచినీరు మజ్జిగ కొబ్బరి నీళ్లు తాగాలి. దుస్తులు కూడా తేలికపాటి వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. బయటకు వెళ్లేటప్పుడు టోపీ గాని గొడుగు గాని సన్ గ్లాసెస్ వాడాలని సూచిస్తున్నారు. వృద్ధులు పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వడదెబ్బ లక్షణాలు ఏమైనా ఉంటే వైద్యులను సంప్రదించాలని అంటున్నారు. వడదెబ్బ లక్షణాలు ఈ విధంగా ఉంటాయని తీవ్రమైన దాహం తలనొప్పి తల తిరగడం వాంతులు అలసటగా ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దగ్గరలో ఉన్న డాక్టర్ని సంప్రదించాలని అంటున్నారు.

**సివిల్ రక్షణ శాఖ అధికారులు ఏమంటున్నారంటే**

రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రత 47 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని అంటున్నారు. కార్లలో ప్రయాణం చేయొద్దని అంటున్నారు. అత్యవసరమైతే వాహనాల ప్రయాణికులకు కొన్ని జాగ్రత్తలు చెబుతున్నారు. కార్లలో గ్యాస్ పదార్థాలు లైటర్లు కార్బోనేటెడ్ పానయాలు సుగంధ ద్రవ్యాలు మరియు బ్యాటరీ లాంటి వస్తువులను ఉంచరాదని హెచ్చరిస్తున్నారు. గాలి ప్రసరణ కోసం కారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉంచడం మేలని అంటున్నారు. తేళ్లు మరియు పాములు చల్లని ప్రదేశాల కోసం ఇళ్లల్లోకి రావచ్చని జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రజలు ఎక్కువగా నీరు మరియు ద్రవాలు తాగాలని గ్యాస్ సిలిండర్ను ఎండలో ఉంచవద్దని విద్యుత్ మీటర్ల పై అధిక లోడు వేయవద్దని మరి ముఖ్యంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నేరిగా సూర్యకాంతి పడకుండా చూసుకోమని హెచ్చరిస్తున్నారు.

# కొత్తూరు సూపర్ కింగ్స్ కి టీషర్ట్స్ అందజేత

- సామాజికవేత్త తుప్పర రవీందర్
- సూపర్ కింగ్స్ సూపర్ గా ఆడాలి




**కొత్తూరు, ఏప్రిల్ 12: డిడి 9 వార్త ప్రతినిధి**

సూపర్ కింగ్స్ జట్టు సూపర్‌గా ఆడి కప్పు గెలవాలని సామాజిక వేత్త తుప్పర రవీందర్ ఆకాంక్షించారు. కొత్తూరు మున్సిపాలిటీలో కేపీఎల్ 9 సీజన్ ప్రారంభం సందర్భంగా కొత్తూరు సూపర్ కింగ్స్ జట్టుకు ఆయన టీషర్ట్స్ అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడిన తుప్పర రవీందర్... క్రీడలు యువత భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, మైదానంలో కష్టపడే వారు జీవితంలో ఎప్పుడూ వెనుకడుగు వేయరని తెలిపారు. "గెలుపు ఓటములు సహజం... కానీ పోరాటమే నిజమైన విజయానికి మార్గం. క్రమశిక్షణ, ఐక్యత ఉంటే ఏ జట్టైనా విజయం సాధిస్తుంది. కొత్తూరు సూపర్ కింగ్స్ జట్టు అదే స్ఫూర్తితో ఆడి కప్పు గెలవాలి" అని ఆయన ఆకాంక్షించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రోళ్ల లక్ష్మయ్య, తుప్పర శంకర్, ఎస్ఎన్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ నాగేష్, రాఘవ, క్రీడాకారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి సంవత్సరంలో మెరిసిన ద్యుతీశ్రీ

- 97 శాతం మార్కులతో ప్రతిభ చాటిన
- రిపోర్టర్ బాలసుబ్రమణ్యం కుమార్తె

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 12 డిడి 9 వార్త**

మెహదీపట్నంలోని సెంటెన్స్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎంపీసీ విద్యార్థిని ద్యుతీశ్రీ అద్భుత ఫలితాలతో అందరినీ ఆకట్టుకుంది. రాజేంద్రనగర్ ప్రముఖ టివి ఛానల్ రిపోర్టర్ మద్దూరి బాలసుబ్రమణ్యం కుమార్తె అయిన ద్యుతీశ్రీ, తాజాగా విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షల్లో 97 శాతం మార్కులు సాధించి ప్రతిభను చాటింది.ఈ విజయంపై కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. తండ్రి బాలసుబ్రమణ్యం,తల్లి సౌజన్య,తమ కుమార్తెకు మిఠాయిలు తినిపిస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఆమె కృషి,పట్టుదలతో ఈ విజయాన్ని సాధించిందని, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ద్యుతీశ్రీ విజయంతో కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు,బంధువులు సామాజిక మాధ్యమాల్లో అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆమె తల్లి దండ్రులు పేర్కొన్నారు.





## కలాం ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించిన బొచ్చు సమ్మయ్య సుజాత

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన బొచ్చు సమ్మయ్య సుజాత లు కలం ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. సమాజంలో ప్రజలను చైతన్య పరచడం లోపలకి పాత్ర వహిస్తున్న సర్వర్ అహ్మద్, సలేంద్రములు చేస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రియనేస్తం ట్రస్టు అధ్యక్షులు నాగరాజు, ప్రెస్ క్లబ్ ములుగు మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు షఫీ అహ్మద్, టీ యు డబ్ల్యూ జె జిల్లా నాయకులు రామ్మూర్తి, మహిపాల్ పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన సీనియర్ జర్నలిస్ట్

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రజాక్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ములుగు ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కొట్టే రాజిరెడ్డి ఆధ్వర్యంలో రజాక్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై ప్రజలను చైతన్య పరచడంలో రజకు కీలక భూమిక పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు షఫీ అహ్మద్, మహిపాల్ రెడ్డి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ బైపీసీ విభాగంలో 984 మార్కులు సాధించిన గుగులోతు దరహాసిని

**బోనకల్,ఏప్రిల్12,(డీడీ9 వార్త):**

ఆదివారం ఇంటర్ ఫలితాల్లో సీనియర్ బైపీసీ విభాగంలో రావినూతల గ్రామ మాజీ సర్పంచ్ గుగులోతు.పంతు గారి మనవరాలు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ శారద దంపతుల కుమార్తె గుగులోతు. దరహాసిని 984 మార్కులు సాధించారు. దరహాసిని మార్కులు సాధించడం పట్ల రావినూతల గ్రామ సర్పంచ్ బద్రు నాయక్, వైస్ సర్పంచ్ దొండపాటి సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు గుగులోతు. నరేష్, గిరిజన సంఘం నాయకులు బాణోతు. నాగేశ్వ రావు,లావూరి. హుస్సేన్,గోపి టెన్ టీవీ రిపోర్టర్ మురళి,వార్డు మెంబర్లు ధరావతు.కృష్ణ, ఎర్రగాని. నాగరాజు, అఫ్జల్,రజిని,కిశోర్, మాజీ సర్పంచ్ కొమ్మినేని. ఉప్రేంద, మాజీ సర్పంచ్ షేక్ వజీర్ మల్లికార్జున్ ,యం .సైదా, ఆర్ఎంపి అసోసియేషన్ నాయకులు కొంగర గోపి, మంది.వీరభద్రం, జోనే బోయిన గురవయ్య తదితరులు అభినందనలు తెలియజేశారు..





# స్వయం ఉపాధితో ఎదగాలి

- **పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**డీ డీ 9 వార్త, ములుగు :**
మల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్యాల వెంకన్న వేంకటేశ్వర ఐరన్ హార్డ్ వేర్ నూతన షాప్ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క వారు ప్రారంభిస్తున వ్యాపారంలో ఉన్నతంగా ఎదగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి రెడ్డి,ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు గారు,యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు చెరుకూరి శ్రీకాంత్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు



# ములుగు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా ధనపనేని ..

- **హర్షం వ్యక్తం చేసిన కాపు సంఘం..**

**ఏప్రిల్ 12 డిడి 9 వార్త వెంకటాపురం.**
వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన మున్నూరు కాపు సంఘం డివిజన్ నాయకులు దనపనేని వెంకటేశ్వర్లు కి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులుగా నియామకం అయిన సందర్భంగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వెంకటేశ్వర్లును వారి స్వగృహంలో కలిసి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జక్కుల శ్యామ్ పటేల్ మాట్లాడుతూ.. మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించి సమాజ సేవలో ముందంజలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చేరు రాంబాబు, దనపనేనినాగరాజు ,జాపతి వెంకటేశ్వర్లు, బాసాని రమేష్, దనపనేనిశివకుమార్, బెజ్జని పూర్ణ, జక్కులరమేష్, బొగ్గులనాగేశ్వరావు, పాల్గొన్నారు.

# హరిబాబు ని పరామర్శించిన భూక్య జంపన్న...సుడి శ్రీనివాస్ రెడ్డి

**గోవిందరావుపేట, ఏప్రిల్ 12 (డిడి 9వార్త)**
మండల మాజీ జడ్పిటిసి తుమ్మల హరిబాబు అనారోగ్యంతో హైదరాబాద్‌లోనిఆసుపత్రిలో హార్ట్ స్టెంట్ చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న, మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్‌లోని హరిబాబు నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. హరిబాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ భగవంతునికి ప్రార్థనలు చేశారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో గోవిందరావుపేట మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్, చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పూర్ణ చందర్, చల్వాయి ఉపసర్పంచ్ భూరెడ్డి మధు, ములుగు జిల్లా యువ నాయకులు బాధావత్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# వేగం కన్నా ప్రాణం ముఖ్యం అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఉద్యమంలా కొనసాగించాలి డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు

- **రామగుండం కమిషనరేట్‌లో సమీక్ష సమావేశం – పోలీస్ క్వార్టర్స్ ప్రారంభం**
- **రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం**
- **ట్రాఫిక్ నియమాలపై కఠిన చర్యలు**
- **డిఫెన్సివ్ డ్రైవింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి**
- **సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం – అధికారులకు సూచన**
- **పోలీసులకు ఆధునిక వసతులతో నివాస భవనాలు**
- **ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచన**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 12 (డిడి9 వార్త):**
తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్ రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు పూల మొక్క అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. సాయుధ పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు.

అనంతరం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో డీజీపీ పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఉద్యమంలా కొనసాగించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాలు సామాజిక సమస్యగా మారుతున్నాయని, వాటి నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని తెలిపారు. ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు.

"వేగం కన్నా ప్రాణం ముఖ్యం"



అనే సందేశాన్ని ప్రతి ఒక్కరికి చేరేలా చేయాలని, ట్రాఫిక్ నియమాల అమలులో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై శిక్షణలు నిర్వహించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరి చేయాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల్లో బాధితుల కుటుంబాల అనుభవాలను ప్రజలతో పంచుకోవడం ద్వారా అవగాహన మరింత పెరుగుతుందని తెలిపారు. అలాగే సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి, ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. అనంతరం గోదావరిఖని ఐబీ కాలనీలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.12.29 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన పోలీస్ క్వార్టర్స్‌ను డీజీపీ ప్రారంభించారు. ఇందులో ఒక ఏసీపీ హౌస్, రెండు ఆర్ఐ క్వార్టర్స్, నాలుగు ఆర్ఎస్ఐ క్వార్టర్స్, 12 ఏఆర్ఎస్ఐ క్వార్టర్స్‌తో పాటు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లకు నివాస గృహాలు నిర్మించారు. ఈ భవనాలు పోలీసు సిబ్బందికి మెరుగైన వసతులు అందించడంతో పాటు పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తాయని డీజీపీ పేర్కొన్నారు. రామగుండం కమిషనరేట్ పోలీసులు ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్టీజోన్I ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, డీసీపీలు, ఎస్పీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఇమ్మడిగూడెం- తాడ్వాయి రోడ్డుపై...

# నిర్లక్షమెందుకో...!!



- **కాంట్రాట్రాక్టర్ పట్టింపులేకనె పనులు నిలిచెను,,,,**
- **అప్పడేమొ అటవీశాఖ కొర్రి పెట్టెను,,ఇప్పడేమె నిర్లక్షం,,,**
- **రేడ్డువెడల్పులేక ప్రయణికులు అవస్థలు,,,**
- **ఈరోడ్డుకు ఇంకెప్పడు మోక్షం కలుగునో,,,,**
- **తాడ్వాయి నుంచి ఏడుల్లా బయ్యరం దాక హైవెరోడ్డు ఉంది**

**ఏటూరునాగారం క్రైం,**
**డిడి9 వార్త ఏప్రిల్ 12,**
మండలకేంద్రమైన తాడ్వాయి నుంచి 9 కిలొమీటర్లు ఇమ్మడి గూదెందాక డబుల్ రోడ్డులేదు ప్రధానరోడ్డు అయినందున వాహనాలు ఎదురెదురుగా వస్తె డికొనడమొ, అదుపు తప్పి బోల్తాపడటమొ అవుతుంది గడసిన నాలుగు ఏండ్లగ రేడ్డువెడల్పు లేక ఇక్కట్లు ఏర్పడుతున్నాయి భద్రాద్రి కొత్తగూడెం బయ్యరం,పాల్వంచ కరకగూడెం,అనంతారం,మెతె ఈ గ్రామాల నుంచి రైతులు,, మహిళలు, ఉద్యోగులు,,కాక శాలకువెల్లెవిద్యార్థులు,మార్కెట్లకు వెల్లురైతులు నిత్యం బీరేల్లి,రంగాపురం,,కాటాపురం ద్వారానె వెల్తారు,,ఈరోడ్డు నిత్యం వాహనాల రద్దీతొ ఉంటుంది, ఆర్ అండ్ బి అధికారుల ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నరు ,,కల్వర్టుల నిర్మాణం కూడ సగందాకనె చేసి వదిలివేసెను బంజర ఎల్లాపురం,,రోశయ్య వాగు వద్ద,,గుట్టమూల సమీపంలొ కల్వర్టులను నిర్మించనె లేదు గతంలొ రోడ్డుమంజూరి చస్తె పనులు పూర్తయె సమయానికి అటవీ శాఖ జిల్లా అధికారి ఆటంకం చేసెను కాంట్రాక్టర్ పెద్దమొత్తంలొ డబ్బులు చెల్లించనని,,పనులను వదిలి వెల్లిపోయెను అప్పటి నుంచి 5 ఏండ్లుగా రోడ్డుబాగుచేసిన దాఖలాలు లేవు జనవరిలొ జరిగిన మహజాతరకి ఇమ్మడి గూడెం నుంచి తాడ్వాయి దాకరోడ్డు మరమ్మత్తులకు నోచుకోవడం లేదు జాతర భక్తలుకోసం అక్కడ తెల్ల మట్టి,, చిప్స్ పోసిచేతులు దులుపుకున్నారు పనులు సక్రమంగా చేయకపోయినా సంబందిత శాఖ అధికారులు పర్సంటేజిలమత్తులొ మునిగితేలారు పనులను పట్టించుకోలేదు,, ఇమ్మడిగూడె నుంచి తాడ్వాయిదాక రోడ్డు అభివృద్ధి చేస్తె ములుగుజిల్లాలోని 28 గ్రామాలు భద్రాద్రి జిల్లాలోని 9మండ లాలు 48 గ్రామాలకు రవాణా సౌకర్యం కలుగుతుంది,







# విద్యార్థుల్లో పుస్తక పఠనా శక్తిని పెంపొందించాలి

- సర్వర్ సామాజిక సేవలు అభినందనీయం
- లక్ష్మీదేవిపేటలో కలాం ఫౌండేషన్ గ్రంథాలయం
- కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు
- సర్వర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి
- గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రియనేస్తం ట్రస్ట్ అధ్యక్షులు పింగిలి నాగరాజు
- ప్రెస్ క్లబ్ ములుగు మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి

**డీ డీ 9 వార్త, ములుగు :**

సమాజ హితం కోసం పాటు పడుతున్న సర్వర్ మహమ్మద్ సేవలు అభినందనీయమని ప్రియనేస్తం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు, ములుగు ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కొట్టే రాజిరెడ్డి లు అన్నారు. వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో కలం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కలం ఫౌండేషన్ గ్రామీణ గ్రంథాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం వారు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాంతాల్లో ప్రజలను విజ్ఞానవంతులు చేసేందుకు గ్రంథాలయం ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతో పాటు సమాజంలో ప్రజలను విజ్ఞానవంతులు చేసేందుకు గ్రంథాలయం ఏర్పాటు చేశారని వారన్నారు. విద్యార్థిని విద్యార్థుల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించాలని అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని వారు సూచించారు. ఉపాధ్యాయునిగా, సమాజ సేవకునిగా సర్వర్ అహ్మద్ ఏటూరు నాగారం ప్రాంతంలో 15 సంవత్సరాలు సేవలందించారని అన్నారు. గిరిజన గుడాల్లో అక్షర జ్ఞానం పెంపొందించి గుత్తి కోయల జీవితాల్లో వెలుగులు నింపారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో పింగళి నాగరాజు తో పాటు సీనియర్ రిపోర్టర్లు కొట్టే రాజిరెడ్డి, షఫీ, రజాక్, మహిపాల్, ఖైరుద్దీన్, ముస్తఫా, రామ్మూర్తి, దుర్గం సూరయ్య, నాగేశ్వరరావు, కలం ఫౌండేషన్ సభ్యులు ఎండి సర్వర్ అహ్మద్, పెండ్యాల సలేంద్రం, సదయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు – నిప్పులు కక్కుతున్న సూర్యుడు

- మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలి
- తగినంత నీరు తాగాలి
- తలపై కవర్లు, టోపీలు ఉపయోగించాలి
- చిన్నపిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- ఎండల తీవ్రతను తక్కువ అంచనా వేయొద్దు – ఆరోగ్యం ముఖ్యం!



**కొత్తూరు 12 ఏప్రిల్**
**డిడి 9 వార్త ప్రతినిధి**

కొత్తూరు మున్సిపాలిటీ లో వేసవి కాలం మొదలవకముందే సూర్యుడు తన ప్రతాపాన్ని తీవ్రంగా చూపిస్తున్నాడు. ఉదయం 10 గంటలు దాటితే చాలు బయటకు వెళ్లడమే కష్టంగా మారుతోంది. రోజు రోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

గత పదిహేను రోజులుగా మిశ్రమ వాతావరణం నెలకొన్నప్పటికీ, ఇప్పుడు ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. వారం రోజులుగా మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల కంటే తగ్గకుండా నమోదవుతుండగా, ఈ నెలాఖరు కల్లా 40 డిగ్రీలకు చేరుకునే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

ఈ ఏడాది ఏప్రిల్ మొదటి వారంలోనే 38 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా ఏప్రిల్ చివర్లో ఎండలు పెరగడం సహజమే అయినా, ఈసారి ముందుగానే తీవ్రత పెరగడం గమనార్హం.

షాద్ నగర్ నియోజకవర్గం లోని ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండగా పరిస్థితి మరింత తీవ్రమైంది. ఎండల దాటికి సాధారణ జీవనం దెబ్బతింటోంది. పరిస్థితి తీవ్రతకు నిదర్శనం.

ఇలా ఏప్రిల్ నెలలోనే ఎండలు మండిపోతుంటే,మే నెలలో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు కూడా అవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు.

# రాజ్యాంగమే దళితులకు జీవనాధారం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ ఏప్రిల్ 12(డిడి 9 వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం బానాజీపేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లనే దళితులకు రిజర్వేషన్లు లభించాయని, అవి లేకపోతే వారి పరిస్థితి తీవ్రంగా ఉండేదని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కూడా ఆ దిశగా జరుగుతున్న చర్యలలో భాగమని పేర్కొన్నారు.

దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు వర్తించవన్న సుప్రీంకోర్టు తీర్పును ఆయన విమర్శిస్తూ, ఆ తీర్పుపై పునఃసమీక్ష జరగాల్సిన అవసరం ఉందన్నారు. "కులం పుట్టుకతో వస్తుంది, మతం మారుతుంది. మతం మారినంత మాత్రాన సామాజిక అసమానతలు తొలగవు. అందుకే రిజర్వేషన్లు కొనసాగాలి" అని స్పష్టం చేశారు.

విద్య ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, పిల్లలకు తల్లిదండ్రులు అందించే గొప్ప ఆస్తి చదువేనని తెలిపారు. కేవలం సర్టిఫికెట్ల కోసం కాకుండా, పోటీ ప్రపంచంలో నిలబడేలా జ్ఞానం సంపాదించాలని విద్యార్థులకు సూచించారు. తాను ఈ స్థాయికి చేరుకోవడానికి రాజ్యాంగం మరియు విద్యే కారణమని అన్నారు.



గ్రామ అభివృద్ధికి హామీలు

గ్రామ అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యే పలు హామీలు ప్రకటించారు. వ్యవసాయ భూములకు సాగునీరు అందేలా కల్వర్టుకు షట్టర్లు ఏర్పాటు చేయడం, అంబేద్కర్ విగ్రహం వరకు సీసీ రహదారి నిర్మాణం చేపట్టడం వంటి పనులు త్వరలో చేపడతామని తెలిపారు. ఆ రహదారికి 'అంబేద్కర్ మార్గ్' అని పేరు పెట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, సర్పంచ్ గైని శ్రీనివాస్, కొమరవెల్లి దేవస్థానం డైరెక్టర్ గోరిగే రవి, విగ్రహ దాత మోత్కరి రామేశ్వర్ రావు, విగ్రహ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# "ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం" – ఎమ్మెల్యే

**జనగామ ఏప్రిల్ 12: (డిడి 9వార్త )బ్యూరో**

పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాకారమవుతోందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం తానేదార్పల్లి గ్రామంలో ఆదివారం రూ.35 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.4.55 కోట్లతో నిర్మించిన 91 ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించారు.

తానేదార్పల్లిని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పైలెట్ గ్రామంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ గ్రామంలోనే 91 ఇళ్లను మంజూరు చేసి వేగంగా పనులు చేపడుతున్నామని చెప్పారు. నియోజకవర్గం రాష్ట్రంలోనే ఇళ్ల నిర్మాణంలో ముందంజలో ఉందని, దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించారు.

మే 31 నాటికి మొదటి విడత ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజలకు లాభం చేకూరుతోందన్నారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. "స్టేషన్ ఘనపూర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం" అని కడియం శ్రీహరి స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, సర్పంచ్ హరిత ఇంద్రారెడ్డి, స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మంగళపల్లి శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎర్రబెల్లి

**పాలకుర్తి ఏప్రిల్ 12(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి, జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ గారు ఇటీవల హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో గుండె శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు శ్రీనివాస్ గారి నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని పరామర్శించారు. ఈ సందర్భంగా "శ్రీను ఉక్కు మనిషి... త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొంటాడు" అని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయనకు మనోధైర్యం నింపారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గారితో పాటు జిల్లా, మండల, గ్రామ స్థాయి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ మరియు సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు





## కోడూర్‌లో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

**జనగామ ఏప్రిల్ 12(డిడి 9వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కోడూర్ గ్రామంలో శ్రీ అక్క మహంకాళీ, బీరప్ప-కామారతి, బుగ్గ పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. కురుమ సంఘం ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు ఆదివారంతో ముగియనున్నాయి. తఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన విగ్రహాల నగర సంకీర్తన గ్రామ ప్రజలను ఆకట్టుకుంది. శనివారం హోమం, జలాభిషేకం, పుష్పాభిషేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రధాన ఘట్టమైన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం (ఏప్రిల్ 12) శ్రవణ నక్షత్ర యుక్త శుభలగ్నంలో ఉదయం 9:30 గంటలకు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## షెడ్యూల్ ఏరియాలోకి విపరీతంగా వలసలు..

- **వలసలను అరికట్టే బాధ్యత ప్రభుత్వానిదే. రాష్ట్ర అధ్యక్షులు పాయం..**

**ఏప్రిల్ 12 డిడి9 వార్త వెంకటా-పురం.**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివారం నాడు ఆర్ అండ్ గెస్ట్ హౌస్ బంగ్లా ఆవరణలో ములుగు జిల్లా అధ్యక్షులు పూణె ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గొండ్వానాసంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ 1980 ముందున్న ఏజెన్సీ ప్రాంతాలు ఇప్పుడున్న ఏజెన్సీ ప్రాంతాలు ఏజెన్సీ ప్రాంతాలుగా కనబడటం లేదని మొత్తం వలస వాదులతో షెడ్యూల్ ఏరియా మొత్తం నిండిపోతుందని ఈ యొక్క వలసలను కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా (ఐటీడీఏ ) ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ బాధ్యత పి ఓ లు తీసుకోని అరికట్టాలని సూచించారు. ట్రైబల్ డెవలప్మెంట్ కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే ఐ టీ డి ఏ . పి ఓ లు ఏజెన్సీలో కొన్ని గ్రామాలలో ఇంకా రోడ్లు మరియు మౌలిక సదుపాయాలు పూరి గుడిసెలోనే జీవనం కొనసాగిస్తున్న ఆదివాసుల జీవన విధానాన్ని ఇప్పటివరకు ఐటీడీఏలు గుర్తించకపోవడం సోషనీయం. పాలక ప్రభుత్వం గొప్పలుగా చెప్పుకునే ఇందిరమ్మ రాజ్యం మరియు పదే పదే గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వ ఆయములో . షెడ్యూల్ ప్రాంతాల ఆదివాసీల భూముల పై అన్యాక్రాంతం ఆయన 98% భూములను కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు షెడ్యూల్ ఏరియాలలో పర్యటించి నివేదిక ఇవ్వాలని కమిటీని ఏర్పాటు చేసి కమిటీ ఏజెన్సీలో పర్యటించి నివేదిక అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇచ్చినప్పటికీ ఆ నివేదిక లను ఇప్పటివరకు దాన్ని బయటకు తీయకుండా నిర్లక్ష్యం చేస్తున్న ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చట్టంచట్టం ప్రకారంగా జిల్లా కలెక్టర్ గాని ఐ టి డి ఏ. పి ఓ లు ఎందుకు పనిచేయడం లేదని ఆరోపించారు. సారవంతమైన ఆదివాసుల భూములు గిరిజనేతరుల చేతులోకి వెళ్లిపోయాయని. కొద్దో గొప్ప ఉన్న ఆదివాసీ భూములను కెసిఆర్ గద్దెనెక్కి దరిద్రపు ధరణిని తీసుకొచ్చి ఉన్న భూమిని మొత్తం ధరణి మీ సేవలో వలస గిరినేతరుల కదంబ హస్తాల్లోకి పట్టా రూపంలో వెళ్లిపోయారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూణేం సాయి పాల్గొన్నారు.



## హిందూ ఐక్యతకు వేదిక కానున్న బుద్వేల్ గ్రామం

- **ఈ నేల 19 న నిర్వహించనున్న సమ్మేళనానికి విస్తృత ఏర్పాట్లు**
- **హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యం**
- **గ్రామస్థులకు ఆహ్వాన పత్రాల పంపిణీ**
- **హిందూ ఐక్యత కోసం బుద్వేల్‌లో మహా సమ్మేళనం**
- **పేద సంఖ్యలో భక్తులు తరలిరావాలని పిలుపు**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 12 డిడి 9 వార్త**

హిందూ ఐక్యతను బలోపేతం చేయడం,సాంప్రదాయ విలువలను పరిరక్షించడం లక్ష్యంగా రాజేంద్ర నగర్ సర్కిల్ బుద్వేల్‌లో ఈ నెల 19న సాయంత్రం 5:30 గంటలకు పాత మున్సిపల్ కార్యాలయం,శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహాలు పూర్తి చేస్తున్నారు.ఈ విషయాన్ని సమ్మేళన కమిటీ అధ్యక్షులు బి.కుమార్, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు సి. చంద్రమౌళి గౌడ్,బండారి బాలకృష్ణ తెలిపారు .ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులకు,హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రికలు అందజేస్తూ,కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. గ్రామంలో ప్రతి వాడలో విస్తృత ప్రచారం నిర్వహించడంతో సమ్మేళనంపై స్థానికుల్లో విశేష ఆసక్తి నెలకొంది.హిందూ సమాజంలో ఐక్యత,పరస్పర సహకారం,సాంస్కృతిక పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ శంకర్ స్వామీజీ (శ్రీమాణికేశ మహాసంస్థానం,దామర్చేడ్), తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు,బ్రహ్మర్షి రేవల్లి రాజుశర్మ(చండీ ఉపాసకులు,భక్తిటీవీ కోటి దీపోత్సవ ప్రధాన పురోహితులు),ముఖ్య వక్త డాక్టర్ వేద ప్రకాష్,మహిళా వక్త జి.ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొని హిందూ ధర్మ పరిరక్షణ,సంస్కృతి గొప్పతనం,యువత బాధ్యతలపై ప్రసంగాలు చేయనున్నారు.

సమ్మేళనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రతా చర్యలు, పార్కింగ్ సదుపాయాలు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు.కార్యక్రమం శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

ఈ నేపథ్యంలో బుద్వేల్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలివచ్చి హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు కోరని శ్యామ్,కోరని నరేందర్, దేవులపల్లి భాస్కరరావు, ఓగిరాల హరికిషన్,ఎం. సురేష్,రమేష్,రిపోర్టర్ రామకృష్ణ,రాజేందర్,నర్సింగ్ రావు,దయానంద్,సమ్మేళనం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం సోసైటీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

- **కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్**

**బోనకల్,ఏప్రిల్12,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని లక్ష్మీపురం సహకార సంఘం ప్రాంగణంలో ఆదివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ,ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు,స్థానిక సర్పంచ్ లు మందా కరుణ, తుళ్లూరు లక్ష్మీనరసయ్య, మర్రి సిలువు లు ప్రారంభించారు.రైతులు తమ మొక్క జొన్నను సరైన ధరకు విక్రయించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు.కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని అధికారులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు,ఈ కార్యక్రమంలో



మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగాల రామరావు,మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు, మాజీ సోసైటి ఛైర్మన్ మదినేనీ వీరభద్రం,జెట్టెం పుల్లయ్య, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## దారుణ హత్యపై గళమెత్తిన ఎర్రబెల్లి... బాధిత కుటుంబాన్ని పరామర్శ

**పాలకుర్తి ఏప్రిల్ 12(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం AK తండా గ్రామంలో జరిగిన దారుణ ఘటనలో గిరిజన యువతి కామాంధుల చేతిలో హత్యకు గురవడం తీవ్ర కలకలం రేపింది ఈ నేపథ్యంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామానికి చేరుకుని యువతి చిత్రపటానికి నివాళులు అర్పించారు అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం నింపారు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## నిరుపేద రైతు కుటుంబం నుంచి వెలిగిన ప్రతిభ...

- **ఇంటర్‌లో మెరిసిన దినేష్**
- **ఎంపీసీలో 467 మార్కులు సాధించి ప్రశంసలు అందుకున్న నునావత్ దినేష్**

**పాలకుర్తి ఏప్రిల్ 12(డిడి 9 వార్త)**

జాఫర్‌గఢ్ మండలం మకుతం తండాకు చెందిన నిరుపేద రైతు కుటుంబానికి చెందిన విద్యార్థి నునావత్ బిక్షపతి - రమల కుమారుడు నునావత్ దినేష్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు ఎంపీసీ విభాగంలో 467 మార్కులు సాధించిన దినేష్ తన కష్టపాటు పట్టుదలతో ఈ విజయాన్ని సాధించాడు పరిమిత వనరుల మధ్య చదువుకుని ఈ స్థాయి ఫలితం సాధించడం విశేషం పదవ తరగతిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దినేష్, చదువులో నిరంతర ప్రతిభను కొనసాగిస్తున్నాడు రాబోయే పరీక్షల్లో కూడా ఇదే స్థాయి ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బంధుమిత్రులు ఉపాధ్యాయులు స్నేహితులు దినేష్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశించారు




TELANGANA BOARD OF INTERMEDIATE EDUCATION, HYDERABAD
Intermediate Public Examination, MARCH-2026, First Year (General)
Memorandum of Marks

REGD NUMBER : 2635108957
NAME : ANDRAS SRI VINYA
FATHER'S NAME : LAXMAN
MOTHER'S NAME : SUMALATHA
DIST/COLLEGE CODE : 35/ 35362 CAT : 1 COM : 19
GENDER : FEMALE MEDIUM : ENGLISH PH CODE: -
(BID: G263500358 )

| YEAR | SUBJECT | PART-I ENGLISH THEORY | PART-I ENGLISH PRACTICAL | PART-II SANSKRIT | PART-III MATHEMATICS A | MATHEMATICS B | PHYSICS | CHEMISTRY |
|---|---|---|---|---|---|---|---|---|
| 1st YEAR | Max Marks | 80 | 20 | 100 | 75 | 75 | 60 | 60 |
| | Marks Secured | 79 P | 20 P | 99 P | 75 P | 75 P | 60 P | 60 P |

GRAND TOTAL: 468 GRAND TOTAL : (in words) *FOUR**SIX***EIGHT*
Env.Edn.Exam:Qualified
RESULT: A GRADE DATE: 12-04-2026
NOTE:
A GRADE >=75%
B GRADE >=60% AND <75%
C GRADE >=50% AND <60%
D GRADE >=35% AND <50%
(Eligibility rules overleaf)
CONTROLLER OF EXAMINATIONS
NOTE: This is computer generated memorandum of marks




# "తీయ"(గా) "కాక" పడుతున్న కాలేజీ!!

- **అక్కడ స్టూడెంట్ ఇక్కడ రిజల్ట్**
- **పకోడి పిల్లను తన పిల్ల అంటూ ప్రచారం**
- **రిజల్టే కాదు స్టూడెంట్ కూడా ఆ కళాశాల కాదు**
- **తల్లిదండ్రులను మోసం చేస్తున్న గోదావరిఖని ప్రైవేట్ కాలేజ్**
- **కళాశాల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి అని విద్యార్థి సంఘాల డిమాండ్**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 12 (డిడి9 వార్త):**

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో విద్యావ్యాపారం పరాకాష్టకు చేరిన వైనం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమవు తోంది, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ఒక ప్రైవేట్ కళాశాల అబద్ధపు ప్రచారాలతో తల్లిదండ్రుల నమ్మకాన్ని తాకట్టు పెడుతూ "తీయ"ని మాటలతో అడ్మిషన్ల వేట సాగిస్తోంది కానీ క్షేత్రస్థాయిలో అసలు రంగు బయట పడటంతో అది ఇప్పుడు అందరికీ చేదు "కాక"ను పుట్టిస్తోంది. అక్కడ ఎక్కడో చదివిన విద్యార్థిని, మరెక్కడో వచ్చిన ర్యాంకును తమ ఖాతాలో వేసుకుంటూ "పక్కోడి పిల్లను తన పిల్ల" అని చెప్పుకునే నీచమైన ప్రచార శైలికి తెరలేపి, కనీసం ఆ విద్యార్థి ముఖం కూడా చూడని సదరు యాజమాన్యం కేవలం బోర్డుల మీద ఫోటోలు ముద్రించి జనాలను నమ్మించే మాయాజాలం చేస్తోంది. అసలు ఆ రిజల్ట్ తమది కాదని, కనీసం ఆ స్టూడెంట్ కూడా తమ కళాశాలకు చెందిన వ్యక్తి కాదని తెలిసినా నిస్సిగ్గుగా ప్రచారం చేస్తూ అమాయకపు తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఈ గోదావరిఖని ప్రైవేట్ కాలేజీ తీరుపై విద్యావేత్తలు మండిపడుతున్నారు. విద్యా ప్రమాణాలను గాలికొదిలేసి కేవలం అడ్మిషన్ల కోసమే అక్రమ మార్గాల్లో ఈ తప్పుడు ప్రకటనలు ఇస్తున్న ఈ సంస్థపై తక్షణమే విచారణ జరిపి, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నందుకు గాను ఆ కళాశాల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు గళమెత్తి డిమాండ్ చేస్తున్నాయి. విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా నిద్ర మేల్కొని ఇలాంటి ఫేక్ మార్కెటింగ్ కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోకపోతే ముందు ముందు విద్యార్థి లోకం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, వాస్తవాలను దాచిపెట్టి అబద్ధాలతో సామ్రాజ్యాలు నిర్మించే ఇలాంటి విద్యా సంస్థల ఆటలు సాగనివ్వబోమని వారు హెచ్చరిస్తున్నారు. పక్కా ఆధారాలతో దొరికిపోయినా బుకాయిస్తున్న ఈ కళాశాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, మోసపోతున్న పేద విద్యార్థులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్థానికులు కోరుతున్నారు.


code **35362** is **Dream Junior College.** Scribd

- **College Code:** 35362
- **College Name:** Dream Junior College
- **Location:** Karimnagar, Telangana (District Code: 35) Scribd

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జానియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

- **అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ నళినీ శ్రీ**

**బోనకల్,ఏప్రిల్12,(డీడీ9 వార్త):**

ప్రభుత్వ జానియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ నళినీ శ్రీ తెలియాజేశారు.

ద్వితీయ సంవత్సరం బైపీసి ప్రభుత్వ కళాశాల విద్యార్థి బి రాహుల్ సాయి 936,ఎంపీసీలో ఎస్ భార్గవ్ 934,వి అరవింద్ కుమార్ 932,షేక్ అఫ్రాద్ 912 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. హెచ్ఈసీ లో జీ దేవి 850మార్కులు,ఎన్ సారిక 847,సీఈసీలో సంతోష్ కుమార్ 765మార్కులు సాధించారన్నారు, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో కే సాయి గణేష్ 457,జీ సాయి ధనుష్ 453,బైపీసిలో సాయికుమార్ 416 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారన్నారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 63శాతం,ప్రథమ సంవత్సరంలో 50 ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ నళినీ శ్రీ తెలియాజేశారు. తక్కువ మార్కులు సాధించిన వారు అధైర్య పడవద్దను మీరల సప్లిమెంటరీ ఇంప్రూవ్మెంట్ అవకాశం ఉంటుందనీ తెలిపారు, ఉత్తమ ఫలితాలు సాధించటానికి కారణమైన విద్యార్థులకు ప్రిన్సిపాల్,

అధ్యాపకులు, అధ్యాపకేతర అభినందనలు తెలియజేశారు.



# తోట మహేష్ యాదవ్‌కు జన్మదిన వేడుకలు





**జనగామ ఏప్రిల్ 12(డిడి 9వార్త )బ్యూరో**

రఘునాథపల్లి మండలం రామరాయని బంగ్లా గ్రామానికి చెందిన కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఆదివారం నిర్వహించారు. మున్సిపాలిటీ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల అద్భుత ప్రతిభ

**దుమ్ముగూడెం, ఏప్రిల్ 12 (డిడి 9వార్త)**

తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల (మార్చి 2026) ఫలితాల్లో దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులైనప్పటికీ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధించి కళాశాల కీర్తిని దశదిశలా చాటారు. గత ఫిబ్రవరి, మార్చిలో నిర్వహించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విభాగంలో మొత్తం హాజరైన విద్యార్థులు 91 మంది, ఉత్తీర్ణత సాధించిన వారు 69 మంది, ఉత్తీర్ణత శాతం 75.82% గా ఉండగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విభాగంలో మొత్తం హాజరైన విద్యార్థులు 82 మంది, ఉత్తీర్ణత సాధించిన వారు 69 మంది, ఉత్తీర్ణత శాతం 84.10% గా ఉంది. ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించిన అగ్రశ్రేణి విద్యార్థుల వివరాలు 1.వర్సా స్వాతి 462 / 500 (సీఈసీ), 2.బుద్ధి యామిని 430 /470 (ఎంపీసీ), 3.కడియాల ఉమా మహేశ్వర గోపాల చౌదరి 398/470 (ఎంపీసీ).

**ద్వితీయ సంవత్సరం విద్యార్థులు**

1.మడకం శ్రావణి 954/1000 (బైపీసీ), 2.సోడే శ్రీవల్లిక 947/1000 (బైపీసీ), 3.సిద్ది సింధు 940/1000 (ఎంపీసీ), 4.ఇర్పా స్వాతి 844/1000 (హెచ్ఈసీ ).ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల కష్టానికి అధ్యాపకుల అంకితభావానికి ఈ ఫలితాలే నిదర్శనమని కొనియాడారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను వారికి సహకరించిన తల్లిదండ్రులను, కళాశాల సిబ్బందిని కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

# పిల్లలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి...

- **చెరువులు, బావుల వద్ద జాగ్రత్తలు తప్పనిసరి**
- **పస్రా ఎస్సై తాజుద్దీన్**



**గోవిందరావుపేట, ఏప్రిల్ 12 ( డి డి 9వార్త)**

మండల ప్రజలకు పస్రా ఎస్సై తాజుద్దీన్,కీలక సూచనలు చేశారు. సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు. “మీ ప్రాణం మీ కుటుంబానికి వెలకట్టలేనిది. నిబంధనలు పాటించండి - ప్రాణాలు కాపాడుకోండి” అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఎండాకాలం తీవ్రంగా ఉండడంతో ఉపశమనం కోసం పిల్లలు, పెద్దలు చెరువులు, కుంటలు, బావుల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందనితెలిపారు. ముఖ్యంగా ఈ సమయంలో స్కూల్ పిల్లలకు వేసవి దృష్ట్యా ఒకపూట బడులు నడుస్తున్నందున, తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలు ఒంటరిగా నీటి వనరుల వద్దకు వెళ్లకుండా పర్యవేక్షణ చేయాలని, భద్రతా చర్యలు తీసుకోవాలని ఎస్సై తాజుద్దీన్ సూచించారు.